


# మనం

చిత్తూరు । తిరుపతి

శనివారం 7 మార్చి 2026

4 పేజీలు





## టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర భాధ్యతల స్వీకారం

తిరుమల, మార్చి 06,మనం న్యూస్:ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయం ముందు ఈవో మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. శ్రీవారి భక్తులకు సాటి భక్తుడిగా సేవ చేస్తానని చెప్పారు.భక్తుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో భక్తులకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు..






## రెండు రోజుల పర్యటన.. గవర్నర్‌కు ఘన స్వాగతం

తిరుపతి: తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శుక్రవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఘన స్వాగతం లభించింది. రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి భరత్ పుష్పగుచ్ఛాలతో గవర్నర్‌కు స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా శనివారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న 22వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా గవర్నర్ హాజరు కానున్నారు.

### తిరుమల ఫోటోషూట్ కేసులో

## కోర్టుకు హాజరైన దివ్వెల మాధురి..

- ముందు రోజే తనూజ బర్త్ డే సెలబ్రేషన్స్‌తో మరో వివాదం.




తిరుమల, మార్చి 06,మనం న్యూస్:దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిల జంట తిరుమలలో వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. 2024లో రీల్స్, ఫోటోషూట్ వివాదం వెంటాడుతుండగానే..తాజాగా తిరుమలలో బిగ్‌బాస్ ఫేమ్ తనూజ పుట్టినరోజు వేడుకలు జరిపి మరో వివాదంలో ఇరుక్కున్నారు. అయితే రెండేళ్ల క్రితం తిరుమల ఫోటోషూట్ కేసులో కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన ముందు రోజే మరో వివాదంలో చిక్కుకున్నారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి, బిగ్‌బాస్ ఫేమ్ తనూజలు బుధవారం కొండపైకి వచ్చారు. అయితే మాధురి, తనూజలు తిరుమలలోని గెస్ట్‌హౌస్‌లో బుధవారం రాత్రి బర్త్ డే వేడుకలుచేసుకోవడం వివాదాస్పదమైంది. అయితే ఈ వివాదం జరిగిన మరుసటి రోజు (గురువారం) తిరుమల పోలీసులు నమోదు చేసిన 2024నాటి కేసులో కోర్టుకు హాజరయ్యారుతిరుమలలో ఫోటోషూట్, రీల్స్ చేసిన కేసులో దివ్వెల మాధురి గురువారం తిరుపతిలో కోర్టుకు హాజరయ్యారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌తో కలిసి ఆమె తిరుపతి రెండవ అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి కోటేశ్వరరావు ఎదుట హాజరయ్యారు. కోర్టులో తిరుమల వన్ టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను మాధురికి అందజేశారు. మే నెల 12న ఇద్దరు జామీనుదారులతో పాటు జామీను పత్రాలను అందజేయాలని కోర్టు ఆదేశించింది. మాధురి తరఫున లాయర్ ఇరుగు రమేష్ కోర్టులో వాదనలు వినిపిస్తున్నారు. ఈ కేసు విచారణ కొనసాగుతుండగానే తిరుమలలో పుట్టిన రోజు వేడుకలు చేసుకుని మరో వివాదంలో చిక్కుకున్నారు.తిరుమలలో మరోసారి టీటీడీ నిబంధనల్ని ఉల్లంఘించడంతో టీటీడీ సీరియస్‌గా స్పందించింది. తిరుమలలో ఇలా బర్త్ డే వేడుకలు చేసుకోకూడదని, టీటీడీ నిబంధనలకు విరుద్ధమని తెలిపారు..వీరిద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు టీటీడీ ప్రకటన విడుదల చేసింది. ఈ వ్యవహారంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ వివాదంలో కూడా మరో కేసు నమోదయ్యే అవకాశం ఉందంటున్నారు. 2024 నాటి కేసులో తిరుపతి కోర్టుకు హాజరవుతుండగా. మరో కేసు నమోదైతే పరిస్థితి ఏంటనే చర్చ జరుగుతోంది.



## త్వరలో తెలంగాణలో కొత్త పార్టీ , శ్రీవారి దర్శనానంతరం వెల్లడించిన కవిత

తిరుమల, మార్చి 06, మనం న్యూస్:సత్యం, న్యాయం, ధర్మం తమ వైపే ఉన్నాయని మొదటి నుంచి చెబుతున్నామని, ఇప్పుడు స్వామివారి దయతో తాము నిర్దోషులమని తేలడంతో ఎంతో ఆనందంగా ఉందని కవిత అన్నారు. దేవుడిపై ఉన్న నమ్మకమే ఈ కష్టకాలాన్ని దాటించిందని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం వేకువజామున తన భర్తతో కలిసి శ్రీవారి అభిషేకం సేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారని కవిత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె రాజకీయ భవిష్యత్తుపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన పని చేసేలా, తెలంగాణ ఇంటి పార్టీగా నిలిచే ఒక కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రజల సమస్యలను దగ్గరగా పరిష్కరించడమే తమ లక్ష్యమని తెలిపారు.తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా ముందుకు సాగుతామని కవిత స్పష్టం చేశారు.భర్త అనిల్‌తో కలిసి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. నాలుగేళ్లుగా ఎదుర్కొన్న మనోవేదన స్వామివారి కృపతో తొలగిపోయిందని ఆమె భావోద్వేగంగా తెలిపారు. తిరుమల శ్రీవారికి మొక్కు పెట్టుకున్నట్లు చెప్పిన కవిత, అది నెరవేరడంతో కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుని తన మొక్కు తీర్చుకున్నట్లు వెల్లడించారు.

## రెవెన్యూ క్లినిక్ లో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

- చిత్తూరులో 15.76.. తిరుపతిలో 9 శాతం కొలిక్కి



తిరుపతి: ఈ ఏడాది రెవెన్యూ సమస్యలను వీలైనంత వరకు కొలిక్కి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ క్రమంలోనే మన్యం జిల్లాలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తోన్న రెవెన్యూ క్లినిక్ ను మిగతా జిల్లాల్లోనూ అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. అర్జీలను పరిష్కరించకుండానే పూర్తయినట్టుగా చూపకూడదని స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ లలో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇచ్చారు. చిత్తూరులో పీజీఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకే పెద్దపీట వేసి ప్రత్యేక బృందాలను నియమించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రీసర్వే జరిగిన పంచాయతీల్లో గ్రామసభలు, రెవెన్యూ సదస్సులు నిర్వహించింది. రెండు జిల్లాల్లో దాదాపు 32వేల అర్జీలు అందాయి. 98 శాతం వీటిని పరిష్కరించామని అధికారులు పేర్కొన్నారు. ఈ లెక్కన రెండు జిల్లాల్లో రెవెన్యూ సమస్యలు లేనట్టే. మరోవైపు ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ ఎస్ లో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 400- 450 దరఖాస్తులు అందుతుండటం గమనార్హం. చిత్తూరు జిల్లాలో రెవెన్యూ క్లినిక్ లపై కాకుండా పీజీఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలపైనే దృష్టి పెడుతున్నారు. ప్రతివారం వచ్చే 150- 200 దరఖాస్తులకు సంబంధించి 15 బృందాలను నియమించారు. మండలాల్లోని రెవెన్యూ సిబ్బందితోపాటు కలెక్టరేట్ లోని అధికారులను క్షేత్రస్థాయికి పంపుతున్నారు. ఒక అర్జీని రెండుసార్లు పరిశీలిస్తున్నారు. తిరుపతి జిల్లాలో తొలి రెవెన్యూ క్లినిక్ చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించి జనవరి 8న కలెక్టరేట్ లో నిర్వహించారు. అనంతరం వెంకటగిరి, గూడూరు, రైల్వేకోడూరు, సూళ్లూరుపేటలో జరిపారు. ఐదుచోట్ల కలిపి 1,313 అర్జీలు రాగా.. 118 పరిష్కరించారు. చిత్తూరు జిల్లాలో 184 దరఖాస్తులు రాగా 29 సమస్యలకు ముగింపు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా సగటున 48.10 శాతం దరఖాస్తులను తిరస్కరించారు. ఏయే కారణాలతో అర్జీలను వెనక్కి ఇచ్చారో అందులో ప్రస్తావించనున్నారు.



## నెయ్యికల్తీపై వాస్తవాలు వెలుగులోకి రావాలి

- ఎంత పెద్దవారున్నా శిక్షపడాలి: సినీ నటుడు సుమన్

తిరుపతి: 'తిరుమల స్వామివారి లడ్డూలో ఉపయోగించే నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశంపై దేశవ్యాప్తంగా శ్రీవారి భక్తులు బాధపడుతున్నారు. నేను ఎక్కడికి వెళ్లినా ఇదే అంశాన్ని అడుగుతున్నారు. ఇందులో నిజాలు వెలుగులోకి వచ్చేలా కమిటీ విచారణ జరగాలి. ఎంత పెద్దవారున్నా శిక్షపడాలి అని సినీ నటుడు సుమన్ కోరారు. తిరుపతిలోని తిరుమలనగర్ లో గురువారం ఆయన నటించిన ధర్మస్థల నియోజకవర్గం సినిమా ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'వేంకటేశ్వరస్వామిగా నటించిన మీరు లడ్డూ కల్తీ వ్యవహారంపై మీ అభిప్రాయం చెప్పండి' అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన మాట్లాడారు. 'కల్తీ జరిగిందని ఊరికే ఆరోపణలు చేయడం కాదు. దాన్ని నిరూపించేలా బలమైన విచారణ జరగాలి. ఇప్పటివరకు జరిగిన విచారణలో కల్తీ జరిగిందని కొందరు, జరగలేదని కొందరు వాదనలకు దిగుతున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కోరుతున్నా, ఒక సిన్సియర్ కమిటీని పెట్టండి. బలమైన ఇన్వెస్టిగేషన్ టీమ్ ను పెట్టి నిజాలు వెలుగులోకి తేవాలి. కల్తీ జరిగి ఉంటే అందులో ఎంతపెద్ద అధికారి ఉన్నా, నాయకులు ఉన్నా శిక్ష పడేలా చూడాలి. కల్తీకి పాల్పడినవారు మళ్లీ తిరుమల, తిరుపతి దేవస్థానంలో అడుగు పెట్టకుండా చర్యలు తీసుకోవాలి' అని కోరుతున్నానని సుమన్ చెప్పారు.

## అనధికారికంగా నీలగిరి చెట్ల నరికివేత

- చెట్ల నరికివేత ను అడ్డుకున్న చుట్టుపక్కల గ్రామస్తులు




శాంతిపురం మండలం మార్చి 6 మనం న్యూస్: తిపురం మండలం సాతు రెవిన్యూ లోని పాత సర్వే నెం. 83/2ఈ ఎల్ పి నెంబర్ 91 విస్తీర్ణం 4 ఎకరాల 94 సెంట్లు గాగల అనాధీనంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి లోని కర్పూరం చెట్లు (యూకలిప్టస్ వృక్షాలు) రాళ్ళబూదుగూరు కు చెందిన కట్టెల వ్యాపారి అనధికారికంగా వృక్షాలను తొలగించాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పక్క గ్రామస్తులు అక్కడికి చేరుకుని సదురు వ్యక్తిని ప్రశ్నించగా 2 లక్షల రూపాయలు నగదును అధికారులకు చెల్లించి అనుమతిని పొందానని అక్కడ వచ్చిన గ్రామస్తులకు తెలియజేశారు. సుమారు 5 ఎకరాల విస్తీర్ణం లోని చెట్లకు కేవలం 2 లక్షలు చెల్లించడమేమిటని ఆశ్చర్య పడిన గ్రామస్తులు ఈ విషయంపై రెవెన్యూ మరియు పంచాయతీ అధికారులను విచారించగా అలాంటిది ఏదీ లేదని తెలిపినట్టు సమాచారం. అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య అక్కడికి చేరుకుని చెట్లు నరికివేతను అడ్డుకున్నాడు. నరికిన వృక్షాలను ఇక్కడే వదిలి అధికారుల వద్ద పొందిన అనుమతి పత్రము నగదు చెల్లించిన రసీదులు పంచాయతీ కార్యాలయానికి తీసుకు వచ్చి చూపించాలని తెలిపి కార్యదర్శి కార్యాలయానికి చేరుకున్నారు. ఎంతసేపటికి కట్టెల వ్యాపారి అనుమతి పత్రాన్ని నగదు చెల్లించిన రసీదుని పంచాయతీ కార్యాలయానికి తీసుకురాలేదు, ఫోనులో కూడా అందుబాటులోకి రాలేదు. తిరిగి కార్యదర్శి ఘటన స్థలానికి చేరుకునే లోపే సుమారు 80 శాతం చెట్లను నరికి అక్కడున్న చెట్లను వాహనాలను కూలీలు అక్కడి నుండి మాయం చేశాడు. ఈ విషయంపై స్థానిక విఆర్ఓ శ్రీనివాసులను వివరణ కోరగా గ్రామస్తులు ఈ విషయం ఈ సంఘటనపై సమాచారం అందించాలని ప్రదేశాన్ని పరిశీలించి పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు. ఈ సంఘటనపై సాధు మరియు రెడ్డివారి పల్లి గ్రామస్తులు ఇలాంటివి ఈ మధ్యన చాలా ఎక్కువైనట్టు రోడ్డు పక్కన చెట్లు రాత్రి కి రాత్రే మాయమైతున్నట్టు ప్రజాధనాన్ని కొందరు దోచుకుంటున్నట్టు తెలిపారు.



## శేషాచల అటవీ ప్రాంతంలో మంటలు

తిరుమల: శేషాచల అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగాయి. కాకులమాను అటవీ ప్రాంతంలోని విండ్ మిల్ ప్రాంతానికి ఆనుకొని మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.



### ఉజ్వల భవిష్యత్తు కోసం

# ఉత్తమ కోర్సు ఎంచుకోండి

▪ యువతరం సేవా సమితి

శ్రీకాళహస్తి, మార్చి 06,మనం న్యూస్:పదో తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు అని, సరైన దిశలో అడుగులు వేస్తేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని యువతరం సేవా సమితి సభ్యులు అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణం తెలుగు గంగ కాలనీలో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 63 మంది, రాజీవ్ నగర్ లోని ప్రతిభ పాఠశాల 20 మంది పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. పది తర్వాత ఇంటర్మీడియట్ తో పాటు పాలిటెక్నిక్, ఐటిఐ వంటి వృత్తి విద్యా కోర్సుల ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం మార్కులే కాకుండా, సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఉండే వివిధ ఉన్నత విద్యా అవకాశాలు, ప్రవేశ పరీక్షల గురించి వివరించిన 'కెరీర్ గైడెన్స్ కరపత్రాలను' పంపిణీ చేశారు. "విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలి. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అండగా ఉండటమే మా సమితి ముఖ్య ఉద్దేశం." అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు, యువతరం సేవా సమితి సభ్యులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. తమకు పరీక్షా సామాగ్రి అందించి, భవిష్యత్తుపై దిశానిర్దేశం చేసినందుకు విద్యార్థులు సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ భవన నిర్మాణం స్థలం రక్షణ ఏది

▪ రామకుప్పం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాబు రెడ్డి

రామకుప్పం ( మార్చ్ 6) మనం న్యూస్: రామకుప్పంమండల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహం చెందిన ఆస్తి ఆక్రమణకు గురిపై కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం లోని 90 బంధార్లపల్లి రెవిన్యూ లెక్క దాఖలా సర్వే నంబర్ 577/7లో 1 ఎకరా11 సెంట్లు భూమి కలదు అందులో 85 సెంట్లులో హాస్టల్లో నిర్మించారు మిగులు భూమిని గత ప్రభుత్వంలో అధికారుల సమక్షంలో సర్వే చేయించి అంబేద్కర్ భవనం కొరకు కేటాయించడం జరిగింది అందుకుగాను గత ఎంపీ నిధులతో 25 లక్షల రూపాయలు నిధులు కూడా మంజూరు చేశారు అయినా భవనానికి ఆ నిధులు సరిపోవని అప్పటి ఇంజనీర్ కొత్త ఎస్టిమేషన్ వేసి 60 లక్షల రూపాయలకు ప్రభుత్వానికి పంపడం జరిగింది అంతలో ఎన్నికల కోడ్ మరియు ప్రభుత్వం మారిపోవడంతో పనులు ప్రారంభించలేకపోయారు ఇప్పటి ఓటమి ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి సదరు భూమిని కాపాడి తక్షణమే అంబేద్కర్ భవనంకు నిధులు మంజూరు చేసి భవనం నిర్మించాలని కోరుతూ ఒకవేళ ఈ విషయంపై స్పందించిన ఎడల సదరు భూమి వద్ద పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రబంధ సంఘాల నాయకులు కలుపుకుంటూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం వ్యక్తం చేస్తామని తెలియజేశారు

## చట్టం నిబంధనలో ప్రకారం మాత్రమే వైద్య సేవలు అందించాలి




చిత్తూరు జిల్లా కలెక్టర్/ మెజిస్ట్రేట్ శ్ సుమిత్ కుమార్ IAS ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ యాక్ట్స్ ప్రకారం జిల్లాలోని గుర్తింపు పొందని ప్రైవేట్ హాస్పిటల్స్, క్లినిక్లు ,డయాగ్నస్టిక్ సెంటర్లు, డెంటల్ క్లినిక్లు ,ఫిజియోథెరపీ యూనిట్లు ఇప్పటికీ రిజిస్ట్రేషన్ కాని వారు , రెన్యువల్ చేయించుకొని వారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి/జిల్లా రిజిస్టర్ (APMCE ACT) చిత్తూరు వారి వద్ద వారం రోజులలో దరఖాస్తు చేసుకొని రిజిస్టర్ చేసుకోవాలని ఆదేశించడమైనది.తదుపరి గడువు లోపల లేదా పత్రికా ముఖంగా ఆదేశాలను విస్మరించిన ఆసుపత్రులపై, సెంటర్లపై, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడును.ఇదివరకే గుర్తింపు పొందిన ఆసుపత్రులు, క్లినిక్లు, చట్టం నిబంధనలో ప్రకారం మాత్రమే వైద్య సేవలు అందించాలని, అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, నివేదికలను ఆన్లైన్లో నమోదు చేయాలని తెలియజేయడమైనది. పై సూచనలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేయడమైనది.

## వ్యక్తిగత శుభ్రతతో బోదకాలు వ్యాధిని అదుపు చేయవచ్చు

▪ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్.



రామచంద్రాపురం: వ్యక్తిగత శుభ్రతతో బోదకాలు వ్యాధిని అదుపు వుంచవచ్చునని తిరుపతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ అన్నారు.శుక్రవారం రామచంద్రాపురం,కమ్మపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ బోదకాలు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు అనారోగ్య నివారణ మరియు వైకల్య నివారణ కిట్లును పంపిణీ చేసారు. ఈ ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ,చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల డైరెక్టర్ చినబాబు ముఖ్య అతిథులుగా ఈ కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎన్ చినబాబు మాట్లాడుతూ బోదకాలు వ్యాధితో బాధపడుతున్న వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తగిన చికిత్స తీసుకుంటే వ్యాధి పూర్తిగా అదుపులో ఉంటుందని తెలిపారు. బోదకాలు రహిత సమాజాన్ని రూపొందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలను చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజా ఆరోగ్యం కోసం ప్రభుత్వం కృత నిచ్చయంతో పని చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళి కృష్ణ,మలేరియా సబ్ యూనిట్ అధికారి మోహన్ బాబు,యంపిహెచ్ఇఓ రమేష్, పిహెచ్ యన్ ప్రమీల, పర్యవేక్షకులు సుబ్రమణ్యం, జయలక్ష్మి,ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 150 బస్తాలఅక్రమరేషన్ బియ్యం పట్టివేత.



పీలేరు మార్చి 6 మనం న్యూస్: పీలేరు పట్టణానికి చెందిన మదనపల్లి రోడ్డు సింహారెడ్డి కాలనీలో కాపురం ఉన్న దేవేంద్ర గోదాములో అమ్మకానికి సిద్ధంగా ఉన్న 150 బస్తాల ఆక్రమ రేషన్ బియ్యాన్ని శుక్రవారం విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి నిలువ ఉంచిన బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఇదివరకు పలుసార్లు రేషన్ బియ్యం నిలువలపై తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇదే గోదాంలో ఆక్రమణ నిల్వలు రేషన్ బియ్యం పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి వదిలేసినట్లు అటు పోలీసులు ఇటు రెవెన్యూ అధికారులపై ప్రజా సంఘాలు నాయకులు పలు అనుమానాలువ్యక్తం చేశారు.

## అసెంబ్లీ సెషన్స్ లో రాష్ట్ర ప్రజల పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన డాక్టర్ విఎం థామస్

▪ కృతజ్ఞతలు తెలియజేసిన టిడిపి యువ నాయకుడు పైనేని మురళి



ఎస్ ఆర్ పురం మర్చి 06 మనం న్యూస్... గతంలో అసెంబ్లీలో నియోజకవర్గ ప్రజల తరఫున నియోజకవర్గంలోని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసిన తీరు చూస్తే యువతకు ఆదర్శంగా నిలిచారు అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా మహిళలు పడుతున్న కష్టాలను అసెంబ్లీ సాక్షిగా వెల్లడించి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునే విధంగా ప్రస్తావించిన తీరును అభినందనీయమని పైనేని మురళి వి ఎం థామస్ ను కొనియాడారు అదేవిధంగా రాబోయే రోజుల్లో విదేశీ తరహాలో ప్రభుత్వం ప్రజలకు సేవలు అందించే దిశగా సలహాలు సూచనలు అందించాలని గంగాధరనెల్లూరు నియోజకవర్గ యువత తరఫున సందర్భంగా ప్రభుత్వం పైనేని మురళి కోరడం జరిగింది.

## గుండెపోటుతో ఆలయ అధికారి మృతి



కార్వేటి నగరం.మార్చి 6. ( మనం న్యూస్): కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ అధికారిగా పనిచేస్తున్న సురేష్ కుమార్ విధులు నిర్వహించేందుకు తిరుపతి నుంచి కార్వేటి నగరం విధులు నిర్వహించేందుకు బయలుదేరే సమయంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు మృతునికి భార్య ఒక కుమారుడు కలడు. ఇతను చేసిన సేవలను కొనియాడారు. ఇతని మృతి పట్ల లోటు అన్నారు. ఆలయ సిబ్బంది మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటి నగరం. మార్చి 6. ( మనం న్యూస్): కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ రూపురేఖలు మారుస్తున్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, మార్చి 6, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో ఉన్న రాజీవ్ నగర్ ప్రాంతం అభివృద్ధి పనులతో రోజురోజుకు కొత్త రూపు సంతరించుకుంటోంది. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవతో రాజీవ్ నగర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.రాజీవ్ నగర్ లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ రోడ్ల నిర్మాణంతో స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలగనున్నాయి. అలాగే రాజీవ్ నగర్ లో నిర్మితమైన టిడ్కో గృహాల సముదాయం సుందరంగా రూపుదిద్దుకుని ప్రాంత అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోంది.ఇంకా పలు అభివృద్ధి పనులను చేపట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, త్వరలోనే రాజీవ్ నగర్ పూర్తిగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా మారనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీకాళహస్తిలో కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం



శ్రీకాళహస్తి, మార్చి06,మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని RTC బస్టాండ్ కూడలి వద్ద శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉద్యమి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొట్టే సాయి ప్రసాద్ గారు పరిసర ప్రాంతాల్లోని దుకాణాలను సందర్శిస్తూ ప్రజలకు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ లక్ష్యాలు మరియు క్రియాశీలక సభ్యత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆసక్తి చూపిన ప్రజలతో జనసేన సభ్యత్వ నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, జయప్రకాష్, మహేష్, గరికపాటి చంద్ర, జానీ భాషా, చిరంజీవి తదితరులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.

▪ చిత్తూరు డి ఆర్ డి ఏ పి డి శ్రీదేవి.



(చిత్తూరు,మార్చ్6,మనం న్యూస్): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చిత్తూర్ డి ఆర్ డి ఏ పి డి శ్రీదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా సమాఖ్య కార్యాలయంలో మహిళా దినోత్సవం ముందస్తు వేడుకల్లో భాగంగా జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అముద ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు పలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీ శక్తి ముందు ఏ శక్తి పనిచేయదన్న విషయాన్ని ప్రతి ఒక్క మహిళా గుర్తించి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావాలన్నారు. నేడు మహిళలు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తూ అనేకమంది స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కుటుంబంలో మహిళ సమర్థవంతంగా తన బాధ్యతను నెరవేరిస్తే ఆ కుటుంబ జీవన ప్రమాణం సాఫీగా సాగుతున్న విషయాన్ని ప్రతి ఒక్క మహిళ గుర్తించాలన్నారు. నేడు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుంది అన్న విషయాన్ని ప్రతి మహిళ గుర్తించాల్సినఅవసరం ఉందన్నారు. విద్య సామాజిక రంగాలపై కూడా మహిళలు చురుకైన పాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా లోకానికి పిడి ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లు రవికుమార్, మంజుల, డిపిఎంలు సుబ్బారెడ్డి మధు, హేమ, పలువురు సంఘ సభ్యులు జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## అండ్ డ్రైవ్ పై కఠిన చర్యలు: సీఐ తిమ్మయ్య



శ్రీకాళహస్తి, మార్చి 6, మనం న్యూస్:పట్టణంలోని స్థానిక పెళ్లి మండపం వద్ద సీఐ తిమ్మయ్య, ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ తిమ్మయ్య తెలిపారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని సీఐ తిమ్మయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ మునస్వామి నాయుడు, కానిస్టేబుల్లు వెంకటేష్ రెడ్డి, హేమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారులు చేసిన తనిఖీల్లో భారీగా రైస్ మిల్లులో పేదలకు అందాల్సిన ఉచిత బియ్యం



మదనపల్లె, మార్చి 06,మనం న్యూస్:అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం సిటిఎం రోడ్ ఎస్టేట్ నందు శుక్రవారం కడప నుండి వచ్చిన విజిలెన్స్ అధికారులు చేసిన తనిఖీల్లో భారీగా రైస్ మిల్లులో పేదలకు అందాల్సిన ఉచిత బియ్యాన్ని పందికొక్కుల్లాగా కొంతమంది అవినీతి అధికారులు డీటీలు సివిల్ సప్లై అధికారులు కొంతమంది చేతుల్లో ఐదు స్టోర్లు నాలుగు స్టోర్లు ఉండడం వల్ల పేదలకు అందాల్సిన ఉచిత బియ్యాన్ని దొంగ మార్గం ద్వారా వీటిని పాలిష్ పెట్టి శుభ్రపరిచి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు రవాణా చేస్తున్నారని ఇలాంటి రైస్ మిల్లర్స్ పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ బియ్యాన్ని మిల్లులకు తరలించిన అవినీతి సివిల్ సప్లై అధికారులను అలాగే ఏ ఏ స్టోర్ ల నుండి పేదలకు సకాలంలో బియ్యం పంపిణీ చేయలేదు అని వాటిపై విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇలాంటి అవినీతి అధికారుల అక్రమ మార్గాల్లో సంపాదనే ధ్యేయంగా ఉన్న అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికార అధికార పై కఠినంగా శిక్షించాలి అని ఆయన డిమాండ్ చేశారు.

## జనసేనపార్టీ ఉద్యమిల సభ్యత్వ నమోదుకు విశేష స్పందన: కలపరవి.



పీలేరు మార్చి 6 మనం న్యూస్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ ఉద్యమిల సభ్యత్వ నమోదులో భాగంగా పీలేరు మండలంలో శుక్రవారం వేపులబయలు గ్రామం బండమీద పల్లిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ ఉపాధ్యక్షులు గురు మోహన్, రాజేష్ యువ నాయకులు జనసేన పార్టీ సిద్ధాంతాలు పార్టీ అమలు చేస్తున్న కార్యాచరణ సభ్యత్వ నమోదు చేసుకుంటే కలిగే లాభాలు గురించి గ్రామాలలో అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కలపరవి మాట్లాడుతూ పార్టీ ఉద్యమిల సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అనుసరిస్తున్న విధివిధానాలు కార్యకర్తలకు చేస్తున్న దిశా నిర్దేశాలు ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో ఆయనరాష్ట్ర ప్రజల, పార్టీ సిద్ధాంతాల పట్ల తీసుకుంటున్న చొరవ వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బండమీదపల్లి యూత్ అధిక సంఖ్యలో పాలొని పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నచ్చి మెచ్చి జనసేన ఉద్యమీల సభ్యత్వాలు తీసుకుంటున్నామని అన్నారు.



## మత్తు పదార్థాలు విడండి...విలువైన జీవితాన్ని ఆస్వాదించండి..ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్

ఎస్ఆర్ పురం మర్చి 06 మనం న్యూస్.... మత్తు పదార్థాలు వీదండి విలువైన జీవితాన్ని అస్వాదించబడీ ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ అన్నారు..శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం పద్మాపురం లోని పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గ్రామాల్లో" విద్యార్థులు చదువుకున్న యువత భాగా చదువుకొని ఉన్నత స్థితికి. ఎదగాలని తెలిపారు గ్రామాల్లో యువత విద్యార్థులు కళాశాల విద్యార్థులు గంజాయి, సారా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. గ్రామాల్లో గొడవలు అల్లర్లు రౌడీయిజం దాదాగిరి చేసేవారు పై వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అలాగే వారిపై ప్రత్యేక నిఘ ఉంటుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మేఘనాథం, పోలీసులు సిబ్బందులు వజ్రవేలు,హరి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకుడు మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు...

## విజయవంతంగా వినికిడి పరీక్షలు




తిరుపతి మార్చి 6 మనం న్యూస్ : శ్రీ శ్రీనివాస లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును విజయవంతంగా వినికిడి పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు తిరుపతి కొంకా వీధి నందు గల తిరుపతి స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ ఇంటర్నే షనల్ డిస్టిక్ చైర్పర్సన్ విచ్చేశారు. ఈ సందర్భంగా తిరుపతి స్పీచ్ హియరింగ్ సెంటర్ అధినేత, ఆడియాలజిస్ట్ డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరానికి ఒకసారి ఆడియాలజిస్తున్న సంప్రదించి వినికిడి నిర్ధారణ పరీక్షలు చేసుకోవడం మంచిది అని చెప్పారు. అలాగే వృద్ధాప్య సమయంలో వినికిడి శక్తి తగ్గుతూ ఉండడం సహజమైనం దున ఇలాంటి వారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వినికిడి పరీక్షలు చేసుకోవడం వలన సమస్యను నివారించుకోవచ్చు అని తెలిపారు. పేదవారికి రాయితీపై యంత్రాలను అం దజేస్తున్నట్లు తెలియజేశారు. సుమారు 50 మందికి పైగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడియాలజిస్టులో డాక్టర్ గోపీనాథ్ డాక్టర్ రంజిత్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు అర్కాట్ కృష్ణప్రసాద్, జగన్నాథం, ఈశ్వర్ రెడ్డి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన యాసీన్



శాంతిపురం మండలం మార్చి 5 మనం న్యూస్: బెంగళూరు లోని జక్కూర్ ఏరో డ్రంకు గురువారం విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ని కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం ఎం కె పురం గ్రామానికి చెందిన శాంతిపురం మైనారిటీ నాయకులు యాసిన్ మర్యాదపూర్వకంగా కలిశారు పార్టీ అభివృద్ధిపై పలు అంశాలను జగన్మోహన్ రెడ్డికి తెలియజేశారు.

## సంకటహర చతుర్థిసందర్భంగా కాణిపాకంఆలయమాడవీధుల్లో వైభవంగా స్వర్ణ బంగారురథం పై ఊరేగింపు



పూతలపట్టు కానిపాకం మార్చి 6 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం మాడవీధుల్లో సంకటహర చతుర్థి సందర్భంగా బంగారు రథం శుక్రవారం సాయంత్రం స్వామివారు నీ ఊరేగింపు జరిగిందిఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ.ఈ వెంకట నారాయణ, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, ఐరాల జడ్పిటీసి సుచరిత, స్థానిక ఉభయ దారులు, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభం





సోమల మార్చి 06 మనం న్యూస్: సోమల మండలం కలమందల వారి పల్లెలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభమయ్యాయి. గ్రామంలో గ్రామస్తులు శివ గణేష్ ఆలయం కొత్తగా నిర్మించారు. ప్రతిష్ట కోసం మూడు రోజులపాటు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఊరంతా విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఆలయాన్ని వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు. ఇందులో భాగంగా రెండవ రోజు స్వామి వారి మూలవిరా ట్యులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హోమ పూజలు నిర్వహించారు. మంగళహార సమర్పించి స్వామివారి మూలమూర్తులకు జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు.

## ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో బహిరంగ వేలం ప్రశాంతంగా సాగిన లైసెన్స్ హక్కుల వేలం.



చౌడేపల్లి మార్చి 6 మనం న్యూస్: చౌడేపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో వివిధ లైసెన్స్ హక్కుల కేటాయింపునకు దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలం రెండో రోజు కూడా ప్రశాంత వాతావరణంలో జరిగింది. గురువారం దేవస్థానం కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ వేలానికి భక్తులు, వ్యాపారులు, డిపాజిట్ దారులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీగా పాల్గొన్నారు.ఈ వేలం ద్వారా దేవస్థానానికి మొత్తం రూ.24,21,000 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ, ఉప కమిషనర్ జె. ఏకాంబరం తెలిపారు. ప్రతి లైసెన్స్ హక్కుకు పోటీగా బిడ్లు పడటంతో వేలం ఉత్సాహభరి తంగా సాగిందన్నారు.దేవస్థానం పరిసర ప్రాంతాలలో అమ్మవారికి భక్తులు సమర్పించే కొబ్బరి కాయల పైచిప్పలను సేకరించుకునే హక్కును కె. మల్లికార్జున రూ.7,70,000లకు దక్కించు కున్నారు. దేవస్థానం పరిసర ప్రాంతంలో స్టీల్, రాగి, ఇత్తడి ప్లేట్లు, జోతులు, హారతి పళ్లెం వంటి పూజా సామగ్రి విక్రయించే హక్కును సోము రూ.90,000లకు పొందారు.అలాగే కొండ కింద కోళ్ల విక్రయ హక్కును ఆర్. పవన్ రూ.7,00,000లకు సొంతం చేసుకున్నారు. భక్తులకు అవసరమైన పేపర్ కవర్లు, బ్యాగులు విక్రయించే హక్కును సి. గజేంద్ర రూ.6,70,000లకు కైవసం చేసుకున్నారు.దేవస్థానంలో ఫోటోలు తీసుకునే హక్కుకు జరిగిన వేలంలో కిరణ్ రూ.1,91,000కు హెచ్చుపాటుగా బిడ్ వేయడంతో ఆ హక్కును పొందారు.ఇంకా కొన్ని లైసెన్స్ హక్కులకు ఎవరూ హాజరుకాకపోవడంతో ఆ హక్కుల వేలాన్ని తరువాతి తేదీకి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ఉప కమిషనర్ జె. ఏకాంబరం, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ ప్రధాన అర్చకులు గంగిరెడ్డి, సుధాకర్, చౌడేపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ చిన్నరెడ్డెప్ప, పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు, అర్చక సిబ్బంది, డిపాజిట్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం





సోమల మార్చి 6 మనం న్యూస్: సోమల మండలంలో గ్రామస్తులు సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. వివరాల్లోకి వెళితే కలికిరి వైపు నుంచి సోమల వైపు గడ్డి లారీ వచ్చింది. మార్గమధ్యంలో కందూరు గ్రామంలో నడి రోడ్డుపై ప్రమాద వశాత్తు మంటలు చెలరేగాయి. మంటలు దట్టంగా వ్యాపించడంతో అప్రమత్తమైన గ్రామస్తులు రోడ్డు పక్కనున్న చెరువులోకి జెసిబి సాయంతో లారీని నెట్టారు. అప్పటికే గడ్డి పూర్తిస్థాయిలో కాలిపోయింది. లారి అగ్ని ఆహుతి అయ్యింది. గ్రామస్తులు సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదమే తప్పింది. చెరువులో నుంచి లారీ డ్రైవర్ ను సురక్షితంగా గ్రామం వైపు తీసుకొచ్చారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై మరియు పుంగనూరు రూరల్ సీఐ సందర్శించారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



చంద్రగిరి, మార్చి 6 మనం న్యూస్ : చంద్రగిరి మండలంలోని పూతలపట్టు, నాయుడుపేట జాతీయ రహదారిలోని బోడెం బాయి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎం. మంజునాథ్ చికిత్స పొందుతూ శుక్రవారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ సైన్సెస్ ( స్విమ్స్ ) ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ( ప్రస్తుతానికి ఎస్ఐ ప్రవల్లిక మేడం లీవ్ లో ఉన్నారు కావున కేసు డీల్ చేస్తే ఎస్ఐ పేరు కనుక్కొని చెప్తా) ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రగిరి పాతపేట జోగల కాలనీకి చెందిన ఎం మంజునాథ్ (32) ఫిబ్రవరి 19 వ తేదీన గురువారం చంద్రగిరి నుండి పాకాల వెళ్తుండగా తిరుపతి నుండి బెంగళూరు వెళ్తున్న కారు వెనక నుండి బలంగా ఢీకొనడంతో మంజునాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ల సూచన మేరకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ సైన్సెస్ (స్విమ్స్ ) ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. శుక్రవారం మధ్యాహ్నం మంజునాథ్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## మహిళా యువ కాపునాడు తంబళ్లపల్లి నేతగా సుమతి



కురబలకోట,మార్చి 6, మనం న్యూస్:తంబళ్ల పల్లి నియోజకవర్గ మహిళా యువ కాపునాడు అధ్యక్షురాలిగా మండలంలోని పూజారివారిపల్లికి చెందిన జె. సుమతిని నియమించినట్లు యువ కాపునాడు పార్లమెంట్ అధ్యక్షులు శెట్టి సీతారాం తెలిపారు. ఆమె నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు సుమతి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సాధికారత కోసం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా మహిళలల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన యువకాపనాడు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.




## మదనపల్లి తాలూకా జేఏసీ రథసారదులుగా సి. రెడ్డిశేఖర్, పోకల మధుసూదన

మదనపల్లె,మార్చి 06,మనం న్యూస్:ఏపీ జేఏసీ మదనపల్లి యూనిట్ చైర్మన్ గా సి. రెడ్డిశేఖర్, సెక్రటరీ జనరల్ గా పోకల మధుసూదన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మదన పల్లి ఎన్జీవో హోం నందు జరిగిన కార్యవర్గ సమావేశంలో మదనపల్లి యూనిట్ జేఏసీ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. కో చైర్మన్లుగా ఎం.శివ ప్రసాద్, నరసింహారెడ్డి, రవి ప్రకాష్, నరసింహులు, విజయ్ కుమార్, చలపతి, మధురవాణి, జి. నాగరాజు, విజయ్ కుమార్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా శశి శేఖర్,ఉపాధ్యక్షులుగా బి. టి. నరసింహులు, కె. హేమలత,ఎమ్.అశోక్, భాస్కర్,బి. వెంకటరమణ, రాజేశ్వరి,రెడ్డప్ప రెడ్డి, రమాదేవి,రామచంద్రారెడ్డి, గిరి వర్ధన్ నాయుడు, మోహన్ రెడ్డి, సుధాకర్, ఎన్. విజయ్ కుమార్ రెడ్డి, చిన్నప్ప జాయింట్ సెక్రటరీలుగా సి. భాస్కర్ రెడ్డి, ఎం. వెంకటరమణ, లీలావతి, శేఖర్ రెడ్డి, రవీంద్ర, గోపాల్, టి. నాగరాజ, ఆనంద రెడ్డి, విద్యాధరరావు, కే. విజయ, మోహన్, పి. వెంకటయ్య, రవి నాయక్ ఒక్కొక్క ఉద్యోగ సంఘం నుండి ఒక్కొక్కరిని కార్యవర్గంలోకి తీసుకోవడమైనది.నూతన కార్యవర్గ ఎన్నిక అనంతరము వారు మాట్లాడుతూ రాష్ట్ర ఏపీ జేఏసీ పిలుపుమేరకు ఏ కార్యక్రమం అయినా మదనప ల్లిలో విజయవంతం చేస్తామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల హక్కుల కోసం, ఉద్యోగులకు రావలసిన న్యాయమైన ప్రయోజనాల కోసం పోరాడుతామన్నారు.

## ములకలచెరువులో తిరుపతి - అకోలా వీక్లీ ఎక్స్ ప్రెస్ స్థాపింగ్

▪ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే అధికారులు వెల్లడి





బి.కొత్తకోట మార్చ్ 6 మనం న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం,ములకలచెరువు రైల్వే స్టేషన్ లో 07605/07606 తిరుపతి – అకోలా – తిరుపతి వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు ఆగుతుందని అధికారి కంగా ప్రకటించారు.ఈ సందర్భంగా శుక్రవారం బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ అభివృద్ధి కనెక్టివిటీని మెరుగుపరచడం మరియు ప్రయాణాన్ని మరింత సౌకర్యవం తంగా చేయడం ద్వారా స్థానిక నివాసితులు, విద్యార్థులు, వ్యాపారులు మరియు ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.ఈ విజయం ఈ ప్రాంత ప్రజల నిరంతర ప్రయత్నాలు మరియు సమిష్టి స్వరాన్ని ప్రతిబింబిస్తుందని,మెరుగైన రైలు కనెక్టివిటీ ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పడుతుంది మరియు చుట్టుపక్కల గ్రామాలకు రవాణాను సులభతరం చేస్తుందన్నారు.ఈ సౌకర్యాన్ని రైల్వే ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని మరియు మన ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పనిచేయడం కొనసాగిద్దామన్నారు. ఈ సందర్భంగా బిజెపి యువ నాయకుడు పసుపులేటి గోపి మాట్లాడుతూ మా ప్రాంత ప్రజల అభ్యర్థనను అంగీకరిం చినందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్,సమస్యపై కృషి చేసిన రాజమండ్రి ఎంపీ పురంధే శ్వరికి,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు.

## 9న ఆదాయపు పన్ను చెల్లింపులపై ఔట్రీచ్ ప్రోగ్రాం

▪ మదనపల్లె ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ సూర్య బాబు నాయక్

బి.కొత్తకోట మార్చ్ 6 మనం న్యూస్ : ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ అనగా (సోమవారం) ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తంబళ్లపల్లె నియోజకవర్గం,హరిమందిరం వీధి,చిన్నసత్రం వద్ద ముందస్తు పన్ను చెల్లింపుల ప్రాముఖ్యత,ఎఐఎస్ పోర్టల్ ద్వారా స్వచ్ఛంద సమ్మతి,ఐటిఆర్ దాఖలు చేయకపోవడం వల్ల కలిగే పరిణామాలు మరియు చట్టబద్ధమైన నోటీసులను పాటించ కపోవడం వల్ల కలిగే పరిణామాల గురించి పన్ను చెల్లింపుదారులలో అవగాహన కల్పించ డానికి ఒక ఔట్రీచ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మదనపల్లె ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ సూర్య బాబు నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఆదాయపన్ను చెల్లింపులు,ఇతర సందేహాలను నివృత్తి చేయడానికి ఈ కార్యక్రమం ఎంత దోహదపడుతుందన్నారు.ఈ అవకాశాన్ని మండలంలోని ఆదాయపు పన్ను చెల్లింపు దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



ఏర్పేడు, మార్చి06,మనం న్యూస్: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజుల కండ్రిగ ఆదర్శ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) డి. ప్రేమలత శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లు, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలిస్తూ వంటగది శుభ్రత మరియు ఆహార నాణ్యతను పరిశీలించారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి, కొన్ని ప్రశ్నలు అడిగి వారి విద్యా స్థాయిని అంచనా వేశారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన ఎంఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు బాల సరస్వతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.